

## కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి గంగుల టార్గెట్ గా పంచ్ లు విసురుతున్న బండి సంజయ్

కొత్తపల్లి నవంబర్ 13(వాయిస్ టుడే) భూకబ్జాలు, అవినీతితో కోట్లు సంపాదించుకున్న గంగుల. యువతను గంజాయి మత్తులో ముంచుతున్న గంగుల. ఓట్ల కోసం ఓటుకు రూ.10 వేలతోపాటు యువతకు 5 వేల సెల్ ఫోన్లు పంచేందుకు సిద్ధమైండు. గంగులకు ఓటమి ఖాయమని కేసీఆర్ కు ఎప్పుడో తెలుసులి. అందుకే చాలా రోజులు బి.ఫాం ఇవ్వని కేసీఆర్. ఒవైసీ వద్దకు పోయి గెలిస్తే కరీంనగర్ మేయర్ పదవి ఎంఐఎంకు ఇస్తానని హామీ ఇచ్చి టిక్కెట్ తెచ్చుకున్న గంగుల. నన్ను ఎదుర్కొనే దమ్ములేక ఒవైసీతో కలిసి ఓడించే కుట్ర చేస్తున్న గంగుల. పొరపాటున గంగుల గెలిస్తే బొట్టు పెట్టుకుని, కంకణం కట్టుకుని తిరిగే పరిస్థితి లేదు. కరీంనగర్ ప్రజలారా.... ఓటు బ్యాంకుగా మారి సత్తా చాటండిలికరీంనగర్ గడ్డపై ఏ జెండా ఎగరేలో మీరే తేల్చుకోండి. ఓటు బ్యాంకు చీల్చి కేసీఆర్ కు మేలు చేసేందుకు కాంగ్రెస్ యత్నిస్తోంది.

భూకబ్జాలు తప్ప కాంగ్రెస్ చేసిందేమిటి?

బస్తీ దవాఖానాసహా అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే

తీగలగుట్టపల్లి ఆర్వోబీ, రోడ్ల విస్తరణ పనులు, స్మార్ట్ సిటీసహా నిధులన్నీ నేను తెచ్చినవే...

కష్టపడి నేను నిధులు తీసుకొస్తే.... గంగుల ఫొటోలు పెట్టుకుట్టుకుని ఊరేగుతున్నడు

మందికి పుట్టిన పిల్లలను తమ పిల్లలుగా చెప్పుకునే రకం గంగుల

గంగుల భాగోతం తెలిసి ఈసడించుకుంటున్న జనం

కేంద్రం ఇండ్లు మంజూరు చేసినా పేదలకు కట్టివ్వని దుర్మార్గుడు

ఆ శాఖకు మంత్రి గంగులే కదా.... కొత్తగా ఒక్క రేషన్ కార్డు ఎందుకివ్వలేదు?

గంగుల మళ్లీ గెలిస్తే జీతాలు, ఫించన్లు రావు...

నేను నిరుద్యోగుల కోసం పోరాడుతుంటే యుద్ధం చేసిన

మా అత్త చనిపోతే ఇంటికొస్తే కేసీఆర్, గంగుల కుట్ర చేసి అర్ధరాత్రి నా ఇంటిపై దాడి చేయించి జైలుకు పంపారులిప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసం పోరాడుతూనే ఉంటా.

## బీఆర్ఎస్ తోనే మరింత అభివృద్ధి

### పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు.. ఎమ్మెల్యే చల్లా



పరకాల (వాయిస్ టుడే) బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గీసుగొండ మండలం హార్జ్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని వారి నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు.కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోయిన మరికొంత మంది నాయకులు గ్రామాలలో ఉన్నారని వారికీ కూడా బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు.రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెసోళ్లను మాయ మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. గ్రామాలల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను వారు పాలిస్తున్న రాష్ట్రాలలో ఏ పథకాలు అమలు చేస్తున్నారో నిలదీయాలన్నారు పార్టీలో చేరినవారు ఆంగోత్ అశోక్, రాజు,నవీన్, రవి, రాజశేఖర్, జీవన్,అక్షయ్ కుమార్,వంశీ,యాకుబ్,రాజు,మహేందర్,రాజేందర్,ప్రశాంత్,మనోజ్ కుమార్,సతీష్ . ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ ఆంగోతు కవిత-మహబూబ్, అధ్యక్షులు వీరన్న, ఉప సర్పంచ్ నర్సింహా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జూలూరి లెనిన్ గౌడ్, యూత్ నాయకులు శిరీష శ్రీకాంత్,కోట ప్రమోద్, బోడ హరి, భూక్యా రాజు, భద్రు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో 30 నామినేషన్లు (స్రూ్కటిని లో) తిరస్కరణ

**124 నామినేషన్లు చెల్లుబాటు**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్**


సూర్యాపేట ,నవంబర్ 13(వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో ఈ నెల 3 నుండి 10 వరకు 154 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా 30 నామినేషన్లు (స్రూ్కటినిలో) తిరస్కరించ బడ్డాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. హుజూర్ నగర్ నియోజక వర్గం నుండి 40 అభ్యర్థులకు గాను 5 తిరస్కరణ 35 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని తెలిపారు. కోదాడ నియోజక వర్గం నుండి 39 అభ్యర్థులకు గాను 3 తిరస్కరణ 36 మంది నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని , సూర్యాపేట నియోజక వర్గం నుండి 42 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 10 తిరస్కరణ 32 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో 33 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 12 తిరస్కరణ 21 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అన్నారు. జిల్లాలో మొత్తం 154 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 30 నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని అలాగే 124 అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటులో ఉన్నాయని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ అధ్యాపకుల సంఘం సంయుక్త కార్యదర్శులుగా... నర్సయ్య, శివరామకృష్ణలు



తొర్రూర్ 13 నవంబర్, వాయిస్ టుడే ప్రతినిధి : ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సంయుక్త కార్యదర్శులుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఉబ్బని నర్సయ్య, చెన్నమల్ల శివరామకృష్ణలు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కొరకు చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మాపై విశ్వాసం ఉంచి వరంగల్ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, ఇతర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి కి సంపూర్ణ మద్దతు



తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 13: భారత కమ్యూనిస్టు పార్టీ పాలకుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం ఈ నెల 16వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటల కు తొరూర్ లోని లయన్స్ భవనం లో ఏర్పాటు చేయనైనది.ఈ సమావేశాని కి ముఖ్య అతిథులు గా సిపిఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ విజయ సారధి,సిహెచ్ రాజారెడ్డి జనగాం జిల్లా కార్యదర్శి పాలకుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి ,భారత కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్న యశస్వినీరెడ్డి పాల్గొంటారు.కావున అన్ని శాఖల కార్యదర్శులు,మండల కార్యదర్శులు,జిల్లా సమితి సభ్యులు,ప్రజా సంఘాల బాధ్యులు,పార్టీ ముఖ్యులు, మాజీ సర్పంచులు,వార్డు సభ్యులు ,తప్పక పాల్గొని ఈ సమావేశాన్ని విజయ వంతం చేయగలరని,కోరుచున్నాము.రాష్ట్ర కౌఆప్షన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు కామ్రేడ్ ఓమా బిక్షపతి సిపిఐ జిల్లా,కార్యవర్గ,సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనం గా దీపావళి సంబరాలు



తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 13: కుల మతాల కు అతీతం గా., చిన్న,పెద్ద తారతమ్యం లేకుండ ఆనందోత్సాహాల నడుమ కష్టాల చీకట్లు తొలగించి సుఖాల వెలుగులు ప్రసాదించాలని కోరుతూ ఉత్సాహం గా దీపావళి పండుగ ను మండల వ్యాప్తం గా ఘనంగా జరుపు కున్నారు. ఇంటి ని దీపాలతో అలంకరించి లక్ష్మీదేవి కి స్వాగతం పలికి అష్ట ఐశ్వర్యాలు ఉండాలని కోరుకుంటూ భక్తి శ్రద్ధల తో పండుగ ను జరుపుకున్నారు. దాని లో భాగం గా మండలం లోని పలు దేవాలయాల లో పూజలు నిర్వహించారు. పట్నం,పల్లె అనే తేడా లేకుండ ప్రతి ఒక్కరు ఉత్సాహం గా పండుగ వాతావరణం లో గడిపారు.మండలం లోని ప్రతి ఇల్లు దీపాల వెలుగుల తో కనిపించింది.చివర గా టపాసులు కాల్చి సంబరాలు జరిపారు.

## లేడి సింగం యశస్వినిరెడ్డి కి లైన్ క్లియర్:



తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 13: తొర్రూర్ డివిజన్ కేంద్రము లో భయం తో బిఆర్ఎస్ ఉరుకులు, పరుగులు మంత్రి కి బిగ్ షాక్,నామినేషన్ ఆమోదం తో బిఆర్ఎస్ కు గుండె దడ,పాలకుర్తి లో యశస్వినిరెడ్డి నామినేషన్ కు లైన్ క్లియర్ నామినేషన్ ఆమోదించిన పాలకుర్తి రిటర్నింగ్ అధికారి యశస్వినిరెడ్డి సమర్పించిన డాక్యుమెంట్ల పై అభ్యంతరం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ కార్య కర్తలు ఆర్ ఓ నిర్ణయం తో షాక్ తిన్న బిఆర్ఎస్ వర్గం సుప్రీంకోర్టు గైడ్ లెన్స్ ప్రకారం అన్ని డాక్యుమెంట్లు సరిగ్గానే ఉన్నాయన్న రోహిత్ సింగ్ తెలియ చేశారు.

## మండి బజార్లో కొండా సురేఖ ఎన్నికల ప్రచారం



వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో :వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనీ 25వ డివిజన్ మండి బజారు, నిజాం పుర ఎల్లమ్మ బజార్, చార్ బౌలి మొదలైన ప్రాంతాలలో మాజీ మంత్రి వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండా సురేఖ గడపగడపకు సురేఖమ్మ అనే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సురేఖ ప్రతి ఇంటింటికి వెళ్లి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ మాట నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంను ఎమ్మెల్యే నరేందర్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ బ్రతకాల ద్వారా పేద బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని కొండా సురేఖ వివరించారు. తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి తప్ప ఎమ్మెల్యే నరేందర్ ఏమీ చేయలేదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని సురేఖ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజల్లో అభివృద్ధి కనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సురేఖ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో గృహవాసులు ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని డివిజన్ అధ్యక్షులు సాజిద్ తోపాటు, కాంటెస్ట్ కార్పోరేటర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కొండ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

**ప్రియుడు మోజులో పడి భర్తను భార్య హతమార్చిన ఘటన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది**



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 13, సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరం పల్లి గ్రామంలో ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చిన భార్య రామేశ్వరం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ కథనం ప్రకారం రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన స్రైలీ నవీన్ (35) సంవత్సరాలు నవీన్ గతంలో జీవనం కోసం విదేశాలకు వెళ్లి అక్కడ నుండి వచ్చి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య ఉదయ రాణి గత కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన శ్యామ నాగరాజు సబ్స్టేషన్లో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు ఈ విషయం భర్తకు తెలియడంతో భార్య భర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో నవీన్ ను హతమార్చాలని ఇద్దరు నిర్ణయించుకున్నారు. అదే అదునుగా భావించి ఆదివారం రాత్రి నాగరాజు నవీన్ కు గ్రామ శివారులో మద్యం తాగించాడు నవీన్ ఇంటికి వచ్చి పడుకున్న తర్వాత ఇద్దరు కలిసి నవీన్ ను సంపులో ముంచి హత్య చంపినట్లుగా తెలిపారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ, ఎస్సై భువనేశ్వర్ రావు, తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నాడు మృతుని సోదరిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ వెల్లడించారు.

## తల్లాడ ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ : తల్లాడ మెయిన్ సెంటర్ లో షాప్ టూ షాప్ ప్రచారం లో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే బి. ఆర్. యస్ పార్టీ అభ్యర్థి సండ్ర. వెంకట వీరయ్య గారులిప్రతి షాప్ కి గడప గడప కి బి. ఆర్. యస్ మేనిఫెస్టోతో తిరుగుతూ ప్రచారం చేస్తూ ఈ నెల 30 వ తారీకు జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కార్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని కలిసి మాట్లాడి ఓటు అడిగారు.

**ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ**

గత 15 సంవత్సరాలనుండి నుండి 3 సార్లు ఆదరించి గెలిపించారు,ఒక కార్యకర్త లాగ పనిచేసిన, నియోజకవర్గం కు 1000 కోట్ల రూపాయల నిధులు తెచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించిన,మీ కుటుంబ సభ్యుడిలాగా, ఏవరు పిలిచినా శుభకార్యం అయినా మంచి అయినా చెడు అయినా మీ చుట్టాలు వచ్చే సరికే మీ ముందు ఉన్నాను,నిత్యం మీతో నే ప్రజల మధ్యనే ఉన్నాను.




## సమాజంలో జర్నలిస్ట్ పాత్ర కీలకం: ఎంపీపీ మేకల వరలక్ష్మ నరేందర్

జనగామ జిల్లా, రఘునాథపల్లి, నవంబర్ 13 (వాయిస్ టుడే): నిత్యం సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు తెలియజేయుటలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మేకల రవీందర్, ప్రధాన కార్యదర్శి బంధ రవీందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన రఘునాథపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయంను ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ అన్ని కష్టనష్టాలకు ఓర్చుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలతో పాటు క్రైమ్, ఆక్సిడెంట్ వార్తలు కవర్ చేసి దానిని ఒక వార్తగా మలిచి ప్రజలకు చేరవేసే సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక అలాంటిదని అన్నారు. ప్రెస్ క్లబ్ రఘునాథపల్లి మండలంలోని 36గ్రామ పంచాయతీలకు సమాచార వేదిక లాంటిదని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, స్థానిక ఎంపీటీసీ పేర్నె ఉషా రవి, ఐజెయూ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కాంగ్రేస్ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, గాదె మహేందర్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు బొక్క రామచంద్రం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, గాదె మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు బాషుమియా, ఐజెయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ దస్తగీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాసమల్ల రాజు, సీనియర్ పాత్రికేయులు కొలుపుల రవి, మోదుగు శ్రీనివాస్, కందుల అనిల్, చిట్యాల స్వామి, రాసమల్ల మల్లేష్, బొల్లం రంజిత్, రాసమల్ల యాకస్వామి, దుబ్బాక అజిత్ గౌడ్, చేర్కు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మనే నమ్మలేని పరిస్థితిలో అధికార పార్టీ నాయకులు సొంత పార్టీ నేతలతో ప్రమాణం చేయించుకుంటున్న నేతలు



(మహబూబాబాద్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి) మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణలు. సీరోల్ మండలంలో అధికార పార్టీ నాయకుల వింత పోకడ. సొంత పార్టీ నాయకులపై నమ్మకం కోల్పోతున్న బిఆర్ఎస్ నాయకులు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు ప్రతిరోజు ఏదో ఒకచోట నిరసన సెగ తగలడం ప్రజలు నిలదీయడం ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులను ఎదురించిన వారిని పక్కనపెట్టి తన అనుంగు అనుచరులకే ఇవ్వడంతో సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తూ పక్క పార్టీ వైపు చూస్తుంటే ఏ గ్రామంలో ఎప్పుడు ఎవరు పార్టీని విడుతున్నారో తెలియని వింత పరిస్థితి. ఓటమి భయంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కు పాల్పడుతున్న నేతలు. ఖాళీ అవుతున్న కారు బేజారవుతున్న నాయకులు. రెడ్యానాయక్ గెలుపు కు సహరిస్తామని ,ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తామని ప్రమాణం చేయిస్తున్న బి.ఆర్.ఎస్ మండల ఉపాధ్యక్షుడు మక్కా గోపయ్య. ముక్కున వేలేసుకుంటున్న ఓటర్లు నియోజకవర్గ వ్యాప్తంగా సర్వత్రా విమర్శలు.

## భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపించండి.. డిగ్రీ కళాశాలను తన సొంత నిధులతో నిర్మిస్తాం: గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి పట్టణంలో ఐటి పరిశ్రమను నెలకొల్పుతానని తద్వార ముప్పై వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని,అలాగే భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్వంత నిధులతో కట్టిస్తానని, మూసి నది ప్రక్షాళన (శుద్ధి) చేసి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తానని చెప్పడం జరిగింది. గ్రామంలో వున్న ప్రతీ కార్యకర్త బిజెపి పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, బొయపల్లి నర్సిరెడ్డి , బోయపల్లి గోపాల్ రెడ్డి, ముష్కె సత్యనారాయణ రెడ్డి, గూడూరు కృష్ణా రెడ్డి కొలను లాక్ష్మా రెడ్డి, గూడూరు బాల్ రెడ్డి, తిరుమణి నర్సింహా, బానోత్ సోమలాల్ , గూడూరు శంకర్ రెడ్డి , కీరు నాయక్, గడ్డం మహిపాల్ రెడ్డి, రవీందర్, నాగ భూషణ్ , ముత్యం రెడ్డి , భాష బోయిన భాస్కర్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.